05ATP10_05ATP10.qxd 10-03-2026 PM 11:19 Page 1



## నిబంధనల మేరకు నిమ్మకాయల కొనుగోలు, అమ్మకాలు చేపట్టాలి



మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, మార్చి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి మార్కెట్‌యార్డులో నిబంధనల మేరకు నిమ్మకాయలు కొనుగోలు, అమ్మకాలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు మంగళవారం మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ భూమా నాగరాగిణికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాడిపత్రి మార్కెట్‌యార్డ్‌కు అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు సరిహద్దు కావడం వల్ల చుట్టుపక్కల మూడు జిల్లాల నుండి దాదాపు 20 మండలాల నుండి రైతులు తాడిపత్రి మార్కెట్ యార్డుకు ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం తీసుకొస్తున్న నిమ్మకాయలకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు 100 మంది రైతులు 1500 బ్యాగులు తగ్గకుండా ప్రతి 3 వారాలు కాయలను తీసుకొస్తారని, దళారుల నుండి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని మార్కెట్ యార్డ్ నిబంధనల మేరకు నూటికి రూపాయి కమిషన్ తీసుకునే విధంగా అమలు చేయాలని, రైతులు తీసుకొచ్చిన వాటికి గేట్లు రద్దు చేయాలని, వేలంపాట మధ్యాహ్నం రెండు నుంచి నిర్వహించాలని, రైతులకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని, బహిరంగ వేలం పాట నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారాంరెడ్డి, కార్యదర్శి నాగరాజు, అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పుట్లూరు మండల కార్యదర్శి లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కౌన్సిలర్ రంగనాథరెడ్డి



వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ రంగనాథరెడ్డి

**తాడిపత్రిటౌన్, మార్చి 10 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని కౌన్సిలర్ ఎం.రంగనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తాడిపత్రి పట్టణంలోని 13వవార్డు సుంకులమ్మపాలెంలో పర్యటిస్తూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కౌన్సిలర్ వార్డులో తిరుగుతూ వీధిలైట్లు, పరిశుభ్రత గురించి వివరిస్తూ డ్రైనేజీలను పరిశీలించి ప్రజలకు తగు సూచనలు తెలియజేశారు.

## పంట వివరాలు సరి చూసుకోండి

**పుట్లూరు, మార్చి 10 ప్రభాతవార్త**





రైతు సేవా కేంద్రంలో జాబితా ఏర్పాటు చేసిన దృశ్యం

పుట్లూరు మండలంలోని రైతులు సాగుచేసిన పంట వివరాలు సరి చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్లూరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో రబీ 2025 సీజన్‌కు సంబంధించిన అన్ని సర్వే నెంబర్లను డిజిటల్ పంట నమోదు లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. రైతు సాగు చేసిన అన్ని పంటలు, బీడుగా ఉన్న భూములు అన్ని కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ జాబితా మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు పొందు పరచడం జరిగిందన్నారు. కావున రైతులందరూ తమ సర్వే నెంబర్లను, పంట వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు. వివరాలు ఏవైనా తప్పుగా నమోదు అయి ఉంటే మూడు రోజుల్లో తెలియజేస్తే వారి వివరాలు సరి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఒ తెలియచేశారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం



జనసేన కార్యకర్తను పరామర్శిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 10 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో నివాసముంటున్న జనసేన కార్యకర్త పబ్బా శ్రీనివాసులు గత నెలలో పక్షవాతం బారిన పడటం జరిగింది. కాలనీకి చెందిన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన కన్వీనర్ సునీల్‌కుమార్ మంగళవారం ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్యస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం 5 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. తదుపరి ఏదైనా అవసరం ఉంటే పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏఎంసి డైరెక్టర్ అబ్దుల్ రహీమాన్, మండల ఉపాధ్యక్షులు జకీర్ హుస్సేన్, కార్యదర్శులు పప్పు వెంకటేష్, మధుఆచారి, నాగభూషణం, గుండ్ల శివ, సోమరాజేష్, జానిబాషా, జనసైనికులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**పెద్దవడుగూరు, మార్చి 10 ప్రభాతవార్త**

మండలంలోని చిట్టూరు, దిమ్మగుడి గ్రామాల్లో మంగళవారం ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలు, డయల్ 100, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా భూమి సమస్యలు, గట్టు సమస్యలు ఏవైనా ఉంటే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. ఎవరైనా గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్కా, పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ తెలియచేశారు.

## మాజీ సిఎంను కలిసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్‌బాషా



మాజీ సిఎం జగన్‌ను కలిసిన ఫయాజ్‌బాష

**తాడిపత్రిటౌన్, మార్చి 10 ప్రభాతవార్త**

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్‌బాషా మంగళవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో తాడేపల్లిలోని జగన్ నివాసానికి చేరుకున్న ఆయన తాడిపత్రి రాజకీయ పరిస్థితులను వైఎస్ జగన్‌కు వివరించారు. అనంతరం పలు విషయాలపై వారు చర్చించారు.

## వాహనాల తనిఖీ



లైసెన్స్‌ను పరిశీలిస్తున్న సిఐ

**తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం సజ్జలదిన్నె క్రాస్‌లో మంగళవారం రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వాహనదారుల లైసెన్స్, ఆర్‌సి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. అలాగే ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. వాహనాల తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.

## కోనవీరాంజనేయస్వామికి అభిషేకాలు

**తాడిపత్రిరూరల్, మార్చి 10 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలసిన కోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా రంగనాథస్వామి, షిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## వైభవంగా గరుడోత్సవం

**యల్లనూరు, మార్చి 10 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన లక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి గరుడోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు విజయస్వామి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు గరుడవాహనంపై మెయిన్‌బజార్, కోటవీధి, పాతపేటలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## కస్తూరిబా విద్యాలయంలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోండి

- కెజిబివి విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి

**తాడిపత్రిటౌన్, మార్చి 10 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీనివాసపురంలో వున్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్మీడియట్ (ఎంఎల్‌టి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)లో అడ్మిషన్ల ప్రవేశాల కోసం సరైన ధృవపత్రాలతో ఈ నెల 12 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13 నుండి 17వ తేదీ వరకు ధృవీకరణ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం "ఏపి కెజిబివి. ఏపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్" వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## రైతుల పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేయాలి

ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.



ఏఓలతో సమావేశం నిర్వహిస్తున్న ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్.

**అనంతపురం రూరల్, మార్చి 10 ప్రభాతవార్త**

అనంతపురం డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారుల తో మంగళవారం ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రబీ పంటను నమోదు రైతుల ఈ కేవైసీని 100 నమోదు చేసి,ఏ పి యఫ్ ఆర్ పూర్తి చేయాడంతో పాటు ప్రభుత్వ పథకాల పురోగతిని తెలుసుకొనిత్వరితగతిన పూర్తిచేయాలని ఏఓలకు ఆదేశించిడం జరిగిందన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రంజాన్ ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ

**నల్లమాడ మార్చి 10 ప్రభాతవార్త**

రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు సలాం ఖాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం లకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు ముస్లిం సోదరులు ఈ రంజాన్ మాసంను ఎంతో పవిత్రంగా భావించి ఉపవాస దీక్షలు చేస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. అల్లా ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల కూటమి పార్టీల నాయకులు టీడీపీ నాయకులు మైలేశంకర్, సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న,బుట్టి నాగభూషణం, మైలే రామచంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనీ,కూటమి పార్టీల నాయకులు , మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

**నంబులపూలకుంట, మార్చి 10 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్, ట్రాలీ

ఎన్‌పికుంట మండలం పరిధిలో అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంపై తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో మట్టి తరలింపుకు ఉపయోగిస్తున్న ఒక ట్రాక్టర్, ట్రాలీను స్వాధీనం చేసుకుని సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సురక్షిత కస్టడీలో ఉంచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయడానికి చర్యలు చేపట్టగా, అక్రమ తవ్వకానికి ఉపయోగించినట్లు భావిస్తున్న జెసిబి వాహనం సంబంధించి విచారణ కొనసాగుతోంది. మండలంలో అక్రమ మట్టి తవ్వకం లేదా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం

**అగళి, మార్చి 10 ప్రభాతవార్త**

అగళి మండలంలో వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో వెలుగు యం.స్, వివో లీడర్లకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ పద్ధతులైనటువంటి ఘన, ద్రవ జీవామృతము బీజామృతము, బీజరక్ష,మల్చింగ్, నీటి సంరక్షణ, అలాగే నీ మాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు,దశపరిణి, ఉమ్మెత్త కషాయం అంటే వివిధ రకాల కషాయాలు, ఏటీఎం, ఏ గ్రేడ్, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, అర్ధ చంద్రకారము, ఇతర ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా వాటిని ఎలా తయారు చేయాలో చేసి చూపించి వాటి ఉపయోగాలు చాలా వివరంగా తెలియజేశారు. అలాగే ఇక్కడికి విచ్చేసినటువంటి లీడర్స్, సిబ్బంది, సభ్యులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి మిగతా వెలుగు గ్రూపు సభ్యులకి, రైతులకి కూడా తెలియజేసి వీలైనంతవరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులని పాటిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని వివిధ రకాల పంటల్లో పాటించవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, ఏపియం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిత్రిభాయి పూలే వర్ధంతి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామగిరి, మార్చి 10 ప్రభాతవార్త**

మండలంలోని పేరూరులోగల మహాత్మాజ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాలలో సావిత్రిభాయి పూలే వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సమాజస్థాపన కోసం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా సాంఘీక దురాచారాన్ని అరికట్టడంలో ప్రముఖ పాత్రపోషించిందన్నారు. మహిళల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని,ఆమె సేవలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు.

## సమయం ఇస్తే మరింత ఎక్కువగా సభ్యత్వ నమోదు



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

**బుక్కపట్నం, మార్చి 10, ప్రభాతవార్త**

తమకు మరింత సమయం ఇస్తే ఎక్కువగా సభ్యత్వ నమోదు నిర్వహిస్తానని మండలం జనసేన పార్టీ నాయకులు కోరారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, మిగతా పార్టీలో రాజకీయంగా ఎదగాలంటే డబ్బు, పలుకుబడి, ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ ఉండాలి కానీ జనసేన పార్టీలో సామాన్య వ్యక్తులకు కూడా అవకాశం ఇచ్చి ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ఆయన అందుకు కాను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అందులో ముఖ్యంగా అనంతపూరం , సత్యసాయి జిల్లా ల అధ్యక్షుడు టి.సి. వరుణ్ కు, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్ కు, ధర్మవరం చిలకం మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారంతో పుట్టపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ దూసుకుపోతుందన్నారు. ముఖ్యంగా బుక్కపట్నం మండలంలో జనసేన పార్టీ చాలా బలంగా ఉందనీ, మాకు ఇంకా సమయం ఇస్తే ఇంకా సభ్యత్వం ఇంకా చాలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తోట అనిల్ కుమార్ జయరాం, సీనా, సంజీవ రాయుడు, మన్సూర్, రమణ సాయి, సంకు మహేష్, చిప్స్ మూర్తి, నాగ, దేవిశెట్టి సాయి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వడ గాల్పులపై అప్రమత్తంగా ఉండండి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, మార్చి 10, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు. మంగళవారం రాష్ట్ర హోమ్ మంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలని సూచించారు. వడగాల్పుల సంబంధిత సమాచారం, అత్యవసర సహాయం అందించడానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా ఎక్కడా త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## వైద్య విద్యలో ఓడిసి విద్యార్థి అద్భుత ప్రతిభ

- ఏడు విభాగాల్లో టాపర్‌గా నిలిచి డాక్టర్ పట్టా అందుకున్న సాయి పొష్ణ

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



డాక్టర్ పట్టా అందుకున్న సాయి పొష్ణతో తల్లిదండ్రులు

మండల కేంద్రానికి చెందిన పిన్ని సాయి పొష్ణ వైద్య విద్యలో ఏడు విభాగాల్లో కళాశాల టాపర్‌గా నిలిచి అద్భుత ప్రతిభ కనబరిచి డాక్టర్ పట్టా అందుకుంది. రెండు రోజుల క్రితం నెల్లూరు నారాయణ కళాశాలలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా సాయి పొష్ణ ఎంబీబిఎస్ పట్టా అందుకున్నారు. సాయి పొష్ణ పిడియాట్రిక్, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, ప్యాథాలజీ, ఫోరెన్సిక్ మెడిసన్, జనరల్ సర్జరీ తదితర ఏడు విభాగాల్లో కళాశాల టాపర్‌గా ఉత్తమ ప్రతిభ కనబరిచి కలెక్టర్ హిమాన్షూ శుక్లా చేతుల మీదుగా మెడల్స్ అందుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం విలేకరులతో సాయి పొష్ణ తల్లిదండ్రులు స్వప్న, నరసింహబాబు మాట్లాడుతూ.... తమ కుమార్తె సాయి పొష్ణ వైద్య విద్యలో ఎడు మెడల్స్ సాధించడం చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా బంధువులు, శ్రేయోభిలాషులు సాయి పొష్ణపై ప్రశంసలు కురిపించడం మహదానందంగా ఉందన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు చేయాలనే లక్ష్యంగా సాయి పొష్ణ చదివి ఈ ఘనతను సాధించిందన్నారు.అమె కష్టానికి తగిన ఫలితం దక్కిందన్నారు. ఈ మదుర క్షణాలు జీవితాంతం గుర్తిండిపోతాయని ఆనందం వ్యక్తం చేశారు.

## స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి



స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న సాకే హరి

**మడకశిర టౌన్ మార్చి 10 ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లాలో స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి డిమాండ్ చేశారు. స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన జీపు జాతా మంగళవారం మడకశిరకు చేరుకుంది. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ సాకే హరి అంబేడ్కర్ విగ్రహానికి నివాకులర్పించారు. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ సాకే హరి మాట్లాడుతూ: ఉమ్మడి జిల్లా లో అనేక గ్రామాల్లో స్మశాన వాటికలు లేవన్నారు. మడకశిర నియోజకవర్గంలో కూడా కొన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయడానికి 2 ఎకరాల చొప్పున భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 16 న స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరుతూ అనంతపురం కలెక్టర్ ఆఫీసు ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డీహెచ్ పీఎస్ అధ్యక్షుడు హనుమంతు, జేఏసీ నాయకులు రవి, గంగాధర్, నాగరాజు, రంగనాథ్, లక్ష్మీనారాయణ, నరసింహ, రామాంజనేయులు, గోవిందప్ప, హనుమంతు, ధను, సికిందర్ పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన పూల వ్యాపారి ప్రసాద్ కుమారుడు

**గోరంట్ల మార్చి 10 ప్రభాత వార్త**





గోల్డ్ మెడల్ సాధించిన రాఘవేంద్ర.

గోరంట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల మర్రి చెట్టు కింద పూల వ్యాపారం చేసుకుంటున్న పూల ప్రసాద్ కుమారుడు రాఘవేంద్ర సౌత్ ఇండియా స్థాయి పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి గోరంట్లకు ఘన కీర్తి చాటాడు.బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో స్కాట్ లో 190 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 107. 5 కిలోలు, డెత్ లిఫ్ట్ లో 165 కిలోలు, కలిపి మొత్తం 462. 5 కిలోల వెయిట్ లిఫ్టింగ్ లో సౌత్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేత రాఘవేంద్రను కుటుంబ సభ్యులతో పాటు గోరంట్ల పట్టణ వాసులు అభినందించారు.

## విష్ణు వర్ధన్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయలేదు

సిఐ డివి.నారాయణరెడ్డి

**కదిరి, మార్చి 10 ప్రభాతవార్త**

బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డిని బ్రహ్మరథోత్సవానికి వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారంటూ సోషల్ మీడియాపై వస్తున్న వార్తల్లోవాస్తవం లేదని, పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి రథోత్సవం సమయంలో వస్తే ఇబ్బందులు ఉంటాయని, అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓ సూచించడంతోనే విష్ణువర్ధన్ నివాసానికి వెళ్లి దర్శన సమయం మార్చుకోవాలని, అందుకు అనుగుణంగా స్వామివారిని ఏ సమయంలోనైనా దర్శించుకోవచ్చని, పోలీసులకు సహకరించండని తెలియజేశామే తప్పా ఎటువంటి హౌస్ అరెస్టు చేయాలేదని పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు.

# ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలపై అధ్యయన కమిటీ ఏర్పాటు...!

మడకశిర టౌన్ మార్చి 10 ప్రభాతవార్త.



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఫైల్ ఫోటో..

గత ఎన్నికలప్రచారంలో ఆర్.ఎం.పి డాక్టర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యయన కమిటీ ఏర్పాటు చేసినట్లు మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, జిల్లా ఆర్ఎంపీ డాక్టర్ల అధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలో ఆర్ఎంపీ డాక్టర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ,ఎన్నికల్లో ఇచ్చిన హామీ పరిష్కారానికి ఈ అధ్యయన కమిటీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని గుర్తు చేశారు. అధ్యయన కమిటీ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ లకు ఆర్.ఎం.పి డాక్టర్ల తరఫున జిల్లా ఆర్ఎంపీ డాక్టర్ల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## 12 నుండి కేజీబీవీలో 6వ తరగతికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ప్రిన్సిపాల్ అనిత

అమరాపురం మార్చి 10 ప్రభాతవార్త



కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరమునకు గాను 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా ఈనెల 12 నుండి ఏప్రిల్1 తేదీ వరకు దరఖాస్తులను అర్హత కలిగిన బాలికల నుండి స్వీకరించినట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 13న ఎంపికైన బాలికల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో 6వ తరగతిలో 40 సీట్లు ఉన్నట్లు,ప్రస్తుతం చదువుతున్న 5వ తరగతి బాలికలు అర్హులన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం 1,20,000 లోపు,పట్టణ ప్రాంతం - 1,44,000 లోపు కలిగి ఉండాలన్నారు. ప్రవేశ ప్రాధాన్యతను బట్టి బడి బయట ఉన్న బాలికలు, అనాథలు,అర్ధ అనాథలు, దివ్యాంగులు కనీసం 40 వికలాంగత్వం కలిగిన బాలికలు అర్హులని ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉచిత నివాసంతో కూడిన నాణ్యమైన విద్యను పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు

## సనాతన బోర్డు ఏర్పాటు చేయాలంటూ..



దీక్షకు మద్దతు తెలుపుతున్న నాయిబ్రాహ్మణులు, తదితరులు

ధర్మవరంటౌన్ , మార్చి 10 ప్రభాతవార్త

హిందూ సనాతన బోర్డు ఏర్పాటుచేయాలని హిందూ సమ్మేళనా కమిటీ ఉపాధ్యక్షులు, జయకృష్ణ ట్రస్టు ఆధ్యక్షులు డాక్టర్ వివేక కుళ్లాయప్పయాదవ్ పేర్కొన్నారు. గత 12 రోజులుగాచేపట్టిన రిలేనిరాహారదీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనా కమిటి ఉపాధ్యక్షులు, జయకృష్ణ ట్రస్టు ఆధ్యక్షులు డాక్టర్ వివేక కుళ్లాయప్పయాదవ్ మాట్లాడుతూ... ఆనాటి నుంచి నేటి వరకు హిందూదేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై దీక్షలు చేపట్టానన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. హిందూమైనార్టీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని,పూజారులకు రూ.15వేలు ఇవ్వాలన్నారు. ఈ దీక్షలకు నాయి బ్రాహ్మణులు లింగమయ్య,రమణ, లింగమూర్తి, శ్రీరాములు, ఆంజనేయులు, సాయిప్రసాద్, దామోదర్, చలపతి, సుబ్బరాయుడు, శ్రీనివాసులు భక్తిపాటలతో దప్పులు వాయించి మద్దతు ప్రకటించారు.అదేవిదంగా వీహెచ్ పీ నాయకులు దుస్సాక్రిష్ణ,జల్లా కార్తీక్, గుండాపుల్లయ్య తదితరులు మద్దతు పలికారు.

## అదుపుతప్పి డివైడర్ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం

భార్య, భర్తకు తీవ్రగాయాలు, భర్త పరిస్థితి విషమం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాకే నరేష్

బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురంకదిరి జాతీయ రహదారిపై మండలంలోని గుమ్మల్లకుంట బస్ స్టాఫ్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో భర్త పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బళ్లారిఖి దుర్గమ్మ గుడి వెనుక భాగంలో నివాసముంటున్న సాకే నరసింహులు కుమారుడు సాకే నరేష్ తన భార్య సాకే గాయత్రితో కలిసి కదిరి పట్టణంలో మంగళవారం జరుగుతున్న ఖాద్రినరసింహ స్వామి తేరుకు ద్విచక్రవాహనంలో వెళ్లారు. తేరు చూసు కొని తిరుగుప్రయాణం అయ్యా రు బత్తలపల్లి మండలం గుమ్మల్లకుంట బస్ స్టాఫ్ సమీపంలోకి రాగానే కుక్క ఉన్నఫలంగా రోడ్డు మీదకు రావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో ఆదుపుతప్పి డివైడర్ను ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో భార్యభర్తలు ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. అక్కడున్న స్థానికుల సహకారంతో క్షతగాత్రులను 108 వాహనంలో ఆర్థిటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు గాయత్రి పరిస్థితి నిలకడగా ఉందని.. నరేష్కు ఐసీయులో ఉంచి వైద్య పరీక్షలు అందిస్తున్నారని. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని బంధువులు తెలిపారు. ఇదిలా ఉండగా నరేష్ కియా ఫ్యాక్టరీలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ప్రమాద వివరాలను అరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



అసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయత్రి

## ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో పాల్గొనకుండా గృహ నిర్బందం చేయడం దారుణం

మడకశిర మార్చి 10 ప్రభాతవార్త:



విష్ణువర్ధన్ రెడ్డిని గృహా నిర్భందం చేసిన పోలీసులు

భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డిని శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో ఒక భక్తుడిగా పాల్గొనకుండా అడ్డుకోవడం దారుణమని బిజేపి నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మానసికంగా ఆందోళన చెందుతూ దేవుడి దగ్గర కూడా రాజకీయాలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ నేత విష్ణువర్ధన్ రెడ్డిని కదిరిలో జరిగే శ్రీ ఖాద్రీలక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొనకుండా పోలీసుల ద్వారా ఆంక్షలు విధిస్తూ బిజెపి నాయకులను గృహనిర్బంధం చేయటం దారుణమని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్నప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వైఖరి దారుణమని దీనికి రానున్న రోజుల్లో కందికుంట వెంకటప్రసాద్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

## మహిళలు కుటుంబ అభివృద్ధికి మూల స్తంభాలు

రొళ్ల మార్చి10(ప్రభాతవార్త):



సమావేశంలో మాట్లాడుతున్న ఎటీఎల్ ఓబులేష్

మండలంలోని రత్నగిరిలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవా న్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిటి సంస్థ ఎటియల్ ఓబులేష్, సీఈఓ హనుమంతు రాయుడు పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ..మహిళలు ఇంటికి వెలుగు అని, ప్రతీ కుటుంబ విజయం వెనుక స్త్రీ శక్తి దాగి ఉంటుందన్నారు. మహిళలకు సమాజంలో సరైన గుర్తింపు, ఆత్మగౌరవం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళకు ఆత్మగౌరవం పెరిగినప్పుడు ప్రతీ రంగంలో రాణిస్తారన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు కుటుంబ అభివృద్ధికి మూల స్తంభాలన్నారు. మహిళలను పురుషులను సమానంగా ప్రోత్సహిస్తే విద్య వైద్యం ఉపాధి రంగంలో రాణిస్తారని ఆ మార్గంలో మహిళలు ఆలోచించాలన్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల ఆలోచన కూడా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆదాయం పెంచుకొని కార్యక్రమాలు కల్పించాలన్నారు. ఆర్డిటి సంస్థ ఆ మార్గంలోనే పయనిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల్లో మహిళలకు పాడిపశువుల పెంపకం అందించాలనే లక్ష్యంతో రత్నగిరిలో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఓబులేష్ పేర్కొన్నారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

## కేజీబీవీ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

వజ్రకరూరు మార్చి 10 ప్రభాతవార్త



ప్రిన్సిపాల్ ధనలక్ష్మి

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని తట్రకల్లు గ్రామంలో ఉన్న కేజీబీవీలో ఆరవ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల కొరకు విద్యార్థినిల నుండి ఈనెల 12 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించినట్లు ఆమె తెలియజేశారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు 40 సీట్లు చొప్పున ఉన్నాయన్నారు. 7,8, 9, 10, ఇంటర్ సెకండియర్ ప్రవేశాలకు ఖాళీగా ఉన్న సీట్లు మాత్రమే భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపిక జాబితాను ఏప్రిల్ 13న నుండి 17 వరకు దరఖాస్తులు పరిశీలించినట్లు ఆమె తెలిపారు.డ్రాప్ అవుట్, అనాథ పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## వి. అగ్రహారం వద్ద చిరుత సంచారం! భయాందోళనలో రైతులు

అమరాపురం మార్చి 10 ప్రభాతవార్త

మండలపరిదిలోని వి. అగ్రహారం గ్రామపరిసరప్రాంతాలలో రాత్రి పూట చిరుతపులి సంచరిస్తున్నట్లు గ్రామప్రజలు అవేదనవ్యక్తంచేస్తున్నారు. అగ్రహారం సమీపంలో కర్ణాటక రాష్ట్రం చెల్లూరు అటవీ ప్రాంతం ఉండడం అగ్రహారం గ్రామం లోని రైతుల తోటల వద్ద రాత్రి వేళల్లో నీరు త్రాగడానికి చిరుత సంచరించిన కాళ్ళగుర్తులు ఉన్నట్లు జగన్నాథ్ అనే రైతు పేర్కొన్నారు.బ్యాటె మరదమ్మ గుడి వద్ద దొడ్డయ్య గొర్రెలమంద వద్దకు వచ్చి కుక్కను ఎత్తుకొని వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గత వారం రోజులుగా వి.అగ్రహారం పరిసర ప్రాంతాల్లో రాత్రివేళల్లో తోటలవద్దకు వెళ్లడానికి రైతులుభయాందోళనకుగురి అవుతున్నారు. పొద్దుమునిగేలోపే రైతులు పొలాలనుండి ,తోటలనుండి ఇంట్లోకి చేరుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత అటవీశాఖఅధికారులు వి. అగ్రహారం పరిసర ప్రాంతాల్లో పర్యటించి చిరుత సంచారాన్ని పసిగట్టి రైతుల భయాందోళనను పరిష్కరించాలని రైతులు కోరుచున్నారు.

## మన గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించి నవ్యవసాయ అధికారి శేఖర్ నాయక్

తాడిమర్రి మార్చి 10 (ప్రభాతవార్త)



తనిఖీ చేస్తున్న ఏవో శేఖర్ నాయక్

మండల పరిధిలో ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న యజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సరఫరా చేయాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఎరువుల నిలువలను తనిఖీ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దిగుమతి చేసుకున్న యూరియా, అమ్మోనియా, సూపర్, కాంప్లెక్స్ మరియు ఇతర ఎరువులు, క్రిమిసంహారక మందుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ కు సంబంధించి అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి. ఎరువుల దుకాణదారులు ఎవరైనా ఎరువులకృత్రిమ కొరత సృష్టించి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రైతులు ఎరువులు క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసిన వెంటనే రసీదును పొందాలని సూచించారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించిన నలుగురు ఉరవకొండ విద్యార్థులు

-అభినందించిన శిక్షణా సంస్థ నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధులు



ఎం.చరిత | కె.సాయి రూప | ఆర్.కైలాష్ | సి.అక్షయ



అర్హత సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధులు

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఉరవకొండకు చెందిన నలుగురు విద్యార్థులు ఎం.చరిత (జెడ్పీ సెంట్రల్ హైస్కూల్), కె.సాయి రూప (చిన్నముష్టూరు ఆదర్శ పాఠశాల), ఆర్.కైలాష్ (ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల), సి.అక్షయ (జెడ్పీహెచ్ఎస్ లక్ష్మినరసింహ కాలనీ) అర్హత సాధించారని నిస్వార్థ ఫౌండేషన్ అధ్యక్షులు తాటికొండ వెంకట్, ప్రధాన కార్యదర్శి నాగమల్లి ఓబులేష్, ఆర్థిక కార్యదరి ్శ రాజేష్ మంగళవారం తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 7న జరిగిన పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయన్నారు. గత 10 సంవత్సరాలుగా నిస్వార్థ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ ఇస్తూ వస్తోందన్నారు. గత ఏడాది కూడా ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తాటికొండ వెంకట్, చంద్రమోహన్, మఠం రాజశేఖర్, రవడగొంది విజయకుమార్, కురుబ వీరన్న, ముక్తం శ్రీనివాస్, బాణాల రాజశేఖర్ మౌనికతో శిక్షణ ఇప్పించగా నలుగురు విద్యార్థులు అర్హత సాధి ంచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీరికి ఈనెల 13వ తేదీన యోగ గురువు భిక్షమయ్య చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నెలకు 1,000 రూపాయల చొప్పున 4 సంవత్సరాలపాటు ఉపకార వేతనం అందిస్తుందని వారు వివరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశంను ఈ నెల 11వ తేదీన బుధవారం ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం నందు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పకుండా రావాల్సి ఉంటుందన్నారు.

## హెచ్పివి వ్యాక్సిన్పై అవగాహన ర్యాలీ

చెన్నేకొత్తపల్లి, మార్చి 10 ప్రభాతవార్త




అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి మండలంలోని ఎన్ఎస్గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ రవినాయక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం, హెచ్పివి వ్యాక్సిన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ..ఈ ర్యాలీ అనంతరం ఎన్ఎస్ గేట్లో పదిమంది బాలికలకు వ్యాక్సిన్ వేయటం జరిగిందని డాక్టర్ తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తిఅయి 15 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయటం జరిగిందని ఈ వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు వ్యాక్సిన్లు వేయటం జరుగుతుందని డాక్టర్ రవి నాయక్ తెలిపారు బుధ, శని, వారాలలో హెచ్పివి వ్యాక్సినేషన్ జరగదన్నారు. 14 సంవత్సరాలు పూర్తిఅయి 15 సంవత్సరాల లోపల వయసు కలిగిన బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకుని ప్రమాదకరమైన వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్త పడాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గల్లంతైన రైతు వడ్డే శ్రీనివాసుల శవమై తేలాడు..!

-పొలం పనులు ముగించుకొని ముఖం కడుక్కోడానికి దిగగా ప్రమాదం

-మోపిడివద్ద హంద్రీనీవా కాలువ నుండి రైతు మృతదేహం వెలికితీత

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



కాలువలోంచి బయటకు తీసిన వడ్డే శ్రీనివాసులు మృతదేహం

మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామం వద్ద హంద్రీనీవా కాలువలో గల్లంతైన రైతు వడ్డే శ్రీనివాసులు (55) శవమై తేలాడు. గ్రామానికి దాదాపు కిలో మీటరు దూరంలో మోపిడి గ్రామంవద్ద కాలువలో స్థానికులు మంగళవారం శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. మృతుని భార్య వరలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు కదిరేశ్వరి, ఛాముండేశ్వరి, రామలక్ష్మి ఉన్నారు. వడ్డే శ్రీనివాసులు పొలం పనులు ముగించుకొని కాలువ నీటిలో ముఖం కడుక్కోవడానికి దిగిన సమయంలో ప్రమాదవశాత్తు కాలిజారి నీటిలో కొట్టుకుపోయినట్లు పోలీసులు నిర్ధారించారు. ప్రభుత్వాసుపత్రిలో వడ్డే శ్రీనివాసులు మృతదేహంవద్ద భార్యా బిడ్డలు బోరున విలపించడం అందరినీ కలిచివేసింది.

## కస్తూరిబా పాఠశాలలో అడ్మిషన్లకై దరఖాస్తు చేసుకోండి

-కెజిబివి ప్రిన్సిపాల్ శిరీష

గోరంట్ల, మార్చి 10 ప్రభాతవార్త



కస్తూరిబా పాఠశాల

మండలంలోని ఖాజాపురం వద్ద గల కెజిబివి పాఠశాలలో ప్రవేశాల కోసం 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. ఇందుకు అర్హులైన విద్యార్థినిలు ఈ నెల 12 నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధృవీకరణ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం కార్యాలయంలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభం



స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ, టిడిపి నాయకులు

రామగిరి, మార్చి 10 ప్రభాతవార్త

మండలానికి మంజూరైన స్వచ్ఛ రథాన్ని మంగళవారం ఎంపిడిఓ గంగావతి, టిడిపి నాయకులు ప్రారంభించారు. ప్రభుత్వం గ్రామాలలో ఇనుము, చెత్తలోని వ్యర్థాలను తీసి అమ్ముకునేలా ప్రజలకు అవకాశం కల్పిస్తూ వాటికి బదులుగా వస్తువులు తీసుకునేలా ఏర్పాటు చేశారని ఎంపిడిఓ తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా వాటిని అమ్ముకునే వాటి ద్వారా వస్తువులు కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రతిరోజు ఈ స్వచ్ఛ రథం గ్రామాల్లో తిరుగుతూ చెత్తను సేకరించి వస్తువులను మార్పిడి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు నాయకులు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కప్పలసాయిలీల, డిప్యూటీ ఎంపిడిఓలు ప్రవీణ్బాబు, సుబ్రహ్మణ్యం, టిడిపి సీనియర్ నాయకులు రామూర్తినాయుడు, రంగయ్య, పరందామయాదవ్, సుధాకర్, మంగాపురం ముత్యాలు, లక్ష్మినారాయణరెడ్డి, మారుతీ ప్రసాద్, పేపర్శీన, ఎంపిటిసి శ్రీనివాసులు, ఆవుల ముత్యాలు, నగేష్నాయుడు, శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అనంతపురం ఆర్డీఓ



ఆర్డీఓ కేశవనాయుడు

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి సురేష్కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన నూతన పాలకవర్గం ఏర్పాటు అయ్యేంతవరకు, లేదా 6 నెలల పాటు అధికారిగా కొనసాగుతారు.

## ట్రాక్టర్ బోల్తా

- ఇరువురికి తీవ్రగాయాలు

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త



ట్రాక్టర్ బోల్తా పడిన దృశ్యం

గుత్తి పట్టణంలోని జంగాలకాలనీ సమీపంలో మంగళవారం సిమెంట్ ఇటుకలను తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో బిల్బన్, గర్మిన్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిరువురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి కూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

-లేపాక్షి ఎంపిడిఓ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు మంగళవారం ఉపాధి కూలీలు భారీఎత్తున నిరసన చేపట్టారు. గత తొమ్మిది వారాలుగా కూలీలకు సంబంధించిన వేతన బిల్లులు మంజూరు కాకపోవడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలలకు పైగా వేతనాలు అందకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, పూట గడవని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎండలు మండిపోతున్నా పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంట్లు, చల్లని తాగునీరు, మజ్జిగ మరియు ప్రథమచికిత్స కిట్లను ఏర్పాటుచేయడంలో అధికారులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నిలిచిపోయిన 9 వారాల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనిచేసే ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని రెండు పూటల మస్టర్విధానాన్ని రద్దుచేసి, పాతపద్ధతిలోనే పనులు నిర్వహించాలని, కూలీలకుఅవసరమైన పనిముట్లను ప్రభుత్వమేఅందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంపిడిఓ నరసింహులుకు అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయకార్మికసంఘం మండలనాయకులు నరసింహప్ప, సిఐటియు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, నాయకులు కంచిసముద్రం లక్ష్మినారాయణ, ఆదినారాయణ, మెటు సంజీవరాయప్ప, అశ్వత్థప్ప, ప్రసన్నకుమార్, శ్రీరాములు, నాగరాజు, గొంగిటిపల్లి గ్రామ ఉపాధి కూలీలు చంద్రకళ, ప్రమీలప్ప, శోభారాణి, సంజీవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల తొలగింపును నిరసిస్తూ ధర్నా

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త



ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

అనంతపురం ప్రభుత్వానుపత్రిలో పనిచేస్తున్న 80 మంది పారిశుద్ధ్య కార్మికుల తొలగింపును నిరసిస్తూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, నాయకులు జగదీష్, సిపిఎం నాయకులు మారుతిప్రసాద్, జగ్గలి రమేష్ మాట్లాడుతూ కొత్త కాంట్రాక్టర్ భాస్కర్నాయుడు ప్రభుత్వ అండతో వయసు మీద పడిందనే నెపంతో 80 మంది కార్మికులను నిర్ధాక్షిణ్యంగా తొలగించడం సరికాదన్నారు. గత 30 ఏళ్లుగా కార్మికులు అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మప్ప, రవి, రాజు, సునీత, పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా జిలకర విక్రమ్

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త



జిలకర విక్రమ్

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన జిలకర విక్రమ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ, యువజన విభాగం బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి ఆర్డీఓ

**బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త**



రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీఓ రామసుబ్బయ్య

ధర్మవరం డివిజన్లోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రెవెన్యూ సేవల్లో వేగం పెంచి, ప్రజలలో రెవెన్యూ శాఖప్రతిష్టను పెంచాలని ధర్మవరం ఆర్డీఓ రామసుబ్బయ్య రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ. భూ సమస్యలకు సంబంధించిన అంశాలను ఆయన క్షుణ్ణంగా పరోశీలించారు. తనఖీ ఆనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం. దరఖాస్తుల పెండింగ్ తగ్గింపు. ప్రజలకు అందే సేవలను మరింత వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, సేవల్లో జాప్యం జరగకుండా, ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత, డిప్యూటి తహసీల్దార్ షణ్ముఖ కుమార్ యాదవ్, మండల సర్వేయర్ జోసఫ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## హౌసింగ్ సామాగ్రి లబ్దిదారులకు అందజేత

**ధర్మవరంటౌన్ , మార్చి 10 ప్రభాతవార్త**



హౌసింగ్ లబ్దిదారులకు సామాగ్రిని అందజేస్తున్న జనసేన నాయకులు,హౌసింగ్ అధికారులు

పట్టణంలోని కొత్త పేట శ్రీసీతారామాంజినేయస్వామి కల్యాణమండపంలో మంగళవారం హౌసింగ్ లబ్దిదారులకు సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 36వ జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజా రెడ్డి చేతులమీదుగా లబ్దిదారులకు కరెంటు వైర్లు, స్విచ్లు, బోర్డులు, పైపులు, పీవీసీడోర్లు తదితర వాటిని అందజేశారు. వార్డులో అర్హులైన లబ్దిదారులకు ఇంటి సామాగ్రిని పంపిణీచేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చిరంజీవి. సచివాలయ అమినిటీస్ జగదీశ్ తదితరులుపాల్గొన్నారు.

## రేపు ముస్లిం సోదరులకు ప్రజా వేదికలో ఇఫ్తార్ విందు

**ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**పర్యవేక్షించిన టిడిపి యువ నేత ధర్మతేజ**

**కళ్యాణదుర్గం,మార్చి 10 ప్రభాతవార్త**



ప్రజా వేదికలో ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణము లోని తెలుగుదేశం పార్టీ ప్రజా వేదికలో బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కోసం భారీ ఎత్తున సాగుతున్నాయి. ఈ సందర్భంగా టిడిపి యువనేత ధర్మ తేజ ఆధ్వర్యంలో ఏర్పాట్లను మంగళవారం పర్యవేక్షించారు. మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ తో టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రజల మౌళిక సదుపాయాల సమస్యల పరిష్కారమే లక్ష్యం



సాయినగర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న హరీశ్ బాబు

**ధర్మవరంటౌన్ , మార్చి 10 ప్రభాతవార్త**

పట్టణంలో ప్రజల మౌళిక సదుపాయాల సమస్యల పరిష్కారమే లక్ష్యమని నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలి పారు. పట్టణంలోని సాయినగర్ కాలనీలో నెలకొన్న మౌళిక సదుపాయాల సమస్యలపై ఆయన మంగళవారం పర్యటించి పరిశీలించారు. ముఖ్యంగా కాలనీలో పెండింగ్ లో ఉన్న సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల ఏర్పాటు వంటి మౌళిక సదుపాయాల కొరత వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ప్రజలు మంత్రి కార్యాలయానికి వెళ్లి తెలియజేశారు. దీంతో హరీశ్ బాబు కాలనీని సందర్శించి స్థానికులతో పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన పనులను అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హరీశ్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై స్పందించి పరిష్కారం చూపుతామన్నారు

## ఘనంగా ఆమనగంట శ్రీరాములు 105వ జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 10, ప్రభాతవార్త**



ఆమనగంట శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ , అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు మాధవ ఆదేశాల మేరకు మంగళవారం కళ్యాణదుర్గం ఏపీ ఎన్జీవో భవనంలో నందు ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణదుర్గం ఏపీఎన్జీ జీవోఅధ్యక్షులుతిరుపాలయ్య అధ్యక్ష తన ,వ్యవసాయ శాఖ ఏడి ఎల్లప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి వారు పూలమనలు వేసినివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ తాలూకా అమనగల్లు గ్రామంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రీరాములు గుంటూరులో రోడ్డు రవాణా శాఖలో దిగువశ్రేణి గుమస్తాగా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారన్నారు.ఎన్జీవో అసోసియేషన్ లో 1957లో రాష్ట్రస్థాయి నేతగా చేశారని పేర్కొన్నారు. ఆ సమయంలో ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా పోరాడి క్విట్ వర్క్ పిలుపునిచ్చారని ఆయన సేవలను కొనియాడారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి జీవో నెంబర్ 1044 విడుదల చేసిందని అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం కావాలని 1959లో అప్పటి భారత ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ను కలిశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఏపీ ఎన్జీవో కార్యదర్శి రాకేష్ ఉపాధ్యక్షులు గంగరాజు కంబదూరు తాలూకా కార్యదర్శి చల్లా కిషోర్ జాయింట్ సెక్రెటరీ జాన్సన్ కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హనుమంత రాయుడు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాక్సిన్ సక్రమంగా వేయండి డాక్టర్ - రాజేష్ కుమార్

**ఆశా కార్యకర్తలకు ప్రోత్సాహక బహుమతి**

**బ్రహ్మసముద్రం మార్చి 10 ప్రభాతవార్త**



ఎదుగుదల లేని పిల్లలను పరీక్షిస్తున్న దృశ్యం



ఆశ వర్కర్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కిశోర బాలుర ఎదుగుదల లేని పిల్లలకు వారికి ఆరోగ్య పరీక్షలు చేసి తగిన మందులు అందించారు అనంతరం ఆశా కార్యక ర్తల సమీక్ష సమావేశం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైద్యాధి కారి మాట్లాడుతూ బుధవారం నుండి మండలంలో ఇటీవల ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన హెచ్‌పివివ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్‌మహమ్మారి ప్రతిఒక్కరిని పీడిస్తోందని అనేక మంది మహిళలు బాలికలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తో బాధపడు తున్నట్లు ఇటీవల నిర్వహించిన ఇంటింటా సర్వేలో గుర్తించామని అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు నివారణ చర్యలు చేపట్టి మొదటి విడతగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. మండలంవ్యాప్తంగా 436 మంది బాలికల లక్ష్యంగా బుధవారం నుండి మూడు రోజులపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సిన్ వేస్తామని తల్లిదండ్రులు సహకరించాలని అయన తెలిపారు. తమ వైద్య సిబ్బంది సహకారంతో 14 ఏళ్ల బాలికలకు వ్యాక్సిన్ తప్పకుండా వేస్తారని, ఈవ్యాక్సిన్‌వల్ల పూర్తిరక్షణ ఉంటుందని ఎటువంటి అపోహలకు గురికావద్దని తెలిపారు. అనంతరం వైద్యాధికారి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచాలని ఉద్దేశంతో ఐదుమంది ఆశాకార్యకర్తలకుప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పీహెచ్ఎన్ ఆదిభయమ్మ సూపర్వైజర్ రామలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్లు రామాంజనమ్మ కాసింబి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరచిన ధర్మవరం విద్యార్థులు



అబాకస్ అంతర్ జిల్లాల పోటీల్లో ప్రతిభకనబరచిన పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు

**ధర్మవరంటౌన్ , మార్చి 10 ప్రభాతవార్త**

అనంతపురం మండలం బుక్కరాయసముద్రం అనంత విద్యానికేతన్ లో ఆదివారం జరిగిన అబాకస్ అంతర్ జిల్లాల అబాకస్ పోటీల్లో మండలంలోని నాగలూరు వద్దగల రూపారాజా పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు సత్తాచాటినట్టు పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. మాస్టర్ లెర్నింగ్ సొల్యూషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లాల అబాకస్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన శాన్వి, పన్విక, ఉషశ్రీ, జ్యోత్స్న సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎం పికయ్యారన్నారు.దీంతో ఎంపికైన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారన్నారు. వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొంటారన్నారు. సత్తాచాటిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో చైర్మన్ తో పాటు డైరెక్టర్లు రూపరాజ కృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ కుమారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు

## విద్యుత్ కోతలపై రైతులు కన్నెర్ర

**రొళ్ల మార్చి10(ప్రభాతవార్త):**



విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న రైతులు

విద్యుత్ కోతలపై రోజురోజుకు రైతులు కన్నెర్రజేస్తున్నారు. విద్యుత్ ఉప కేంద్రాల ఎదుట కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని నిరసనకు దిగుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ఎదుటే ఎండిపోతుండటంతో ఆగ్రహించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రొళ్ల మండలం బిజీ హళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మంగళవారం రైతులు ఆందోళనకు దిగారు.సమయపాలన లేకుండా కరెంటు కోతలు విధిస్తుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఎం.రాయపు రం గ్రామానికిచెందిన రైతులు నరసింహారెడ్డి,రవికుమార్, జగదీష్, రాజన్న, మాలింగప్ప, చిరంజీవి సీతారామప్ప, మహేష్,దేవరాజ్,రంగనాథ్, తిప్పే స్వామి తదితరులు విద్యుత్తు సబ్‌స్టేషన్‌ముందు అధికారులపై ప్రభుత్వం పై మండిపడ్డారు.విషయం తెలుసుకున్న మండల ఏఈ నిజముద్దీన్ బిజీ హళ్లి సబ్ స్టేషన్ కు చేరుకొని రైతులకు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని నచ్చ చెప్పడంతో రైతులు నిరసనను విరమించారు.

## 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**అమరాపురం మార్చి 10 ప్రభాతవార్త**



మండల కన్వీనర్ దృశ్యం

మండల కేంద్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 12న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైయస్సార్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్ నాథ్ తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ,హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి , నియోజకవర్గ అబ్జర్వర్ రఘునాథ్ రెడ్డి , రాష్ట్ర ఎస్ ఈ సి కౌన్సిల్ సభ్యులు మరియు మండల పరిశీలకులు వైసీ గోవర్ధన్ రెడ్డి , శ్రీరాములు, కామరాజు ల పర్యవేక్షణలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పఆధ్వర్యంలో అమరాపురం పట్టణంలో ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏర్పాటు చేయడమైనది. మండలంలోని రాష్ట్ర స్థాయి నాయకులు ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు 11 పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పంచాయతీల కన్వీనర్లు పంచాయతీల కమిటీ సభ్యు లు పంచాయతీ కమిటీబఫ కన్వీనర్లు పంచాయతీల అనుబంధ కమిటీ సభ్యులు పంచాయతీ పరిధిలోని సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతున్నారు.

## సాయి భీమా నగర్‌లో రూ.6 లక్షలతో సిమెంటు రోడ్డు

**-లయన్స్‌క్లబ్, స్టడీ యోగా కేంద్రానికి రాకపోకలకు తొలగిన ఇబ్బందులు**



నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని సాయి భీమా నగర్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 6 లక్షల రూపాయలతో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఉరవకొండ పీఏసీఎస్ చైర్మెన్ ప్యారం కేశవానంద ముఖ్య అతిథిగా హాజరై లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, స్థానికులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కాలనీలో సిమెంట్ రోడ్డు లేకపోవడంతో మట్టి రోడ్డు గుంతలుపడి వర్షాలు కురిసిన సమయాల్లో అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంటుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. విషయాన్ని లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానికులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. దీంతో కాలనీలోని లయన్స్ క్లబ్ స్టడీ, యోగా కేంద్రానికి ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు మార్గం సుగుమంకాగా వారు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, వ్యవస్థాపక ఉపాధ్యక్షులు చందా కేశన్న, జిల్లా ఛైర్మెన్లు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, కొమ్మసాని బాలచంద్ర, రీజియన్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, ప్రతినిధులు ఎం.సి.నాగభూషణ, రెడ్డిమాసి సత్యనారాయణ, జి.కె.శ్రీధర్, సి.నాగేశ్వరరావు, బి.జయప్రకాష్, స్థానికులు సైదం సోమశేఖర్, విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 12న ఎంజీఎన్ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

**ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 19వ సామాజిక తనిఖీకు సంబంధించి ప్రజా వేదిక కార్యక్రమం ఈనెల 12వ తేదీన ఉదయం 9.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరుగుతుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఉరవకొండ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 01-04-2024 నుండి 31-03-2025 వరకు జరిగిన 9,52,66,678 రూపాయలు విలువైన పనులకు సంబంధించి గత ఏడాది డిసెంబర్ 18 నుండి ఈ ఏడాది మార్చి 9 వరకు సామాజిక తనిఖీ జరిగిందన్నారు. తనిఖీ చేసిన పనుల యొక్క వేతన చెల్లింపులు, క్షేత్రస్థాయిలో తనిఖీ బృందం దృష్టికి వచ్చిన విషయాలపై ప్రజా వేదిక జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## యుద్ధాన్ని సాకుగా చూపి వంట గ్యాస్ ధరలు పెంచడం అన్యాయం

**-విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి**

**ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులను సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడం అన్యాయమని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవ్‌రెడ్డి మండిపడ్డారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్‌పై 60 రూపాయలు, కమర్షియల్ సిలెండర్‌పై 115 రూపాయలు పెంచారని ఇది సాధారణ ప్రజలపై మరింత భారం మోపుతుందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ధరలను పెంచుతూ సామాన్యుల జీవనాన్ని మరింత కష్టతరం చేస్తోందన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసమని వాపోయారు. గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, సహాయ కార్యదరి శ నాగేంద్ర, రైతు సంఘం నాయకులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ఎన్జీవో వ్యవస్థాపక సభ్యుడు శ్రీరాములు 105వ జయంతి

**-సేవలను కొనియాడిన ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ నాయకులు**

**ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త**



అమనగంటి శ్రీరాములు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఏపీ ఎన్జీజీవో నాయకులు

ఏపీ ఎన్జీవోస్ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు దివంగత అమనగంటి శ్రీరాములు 105వ జయంతి మంగళవారం సాయంత్రం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అమనగంటి శ్రీరాములు చిత్రతటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు ఎం.భాస్కర్‌బాబు, ప్రధాన కార్యదర్శి పి.గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్జీవోల సంక్షేమానికి శ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సేవ, త్యాగం, నిబద్ధతతో ప్రతి ఉద్యోగి మెలగాలని శ్రీరాములు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జగన్నాథ్, ఉపాధ్యక్షులు పర్వతప్ప, ప్రసాద్, కార్యదర్శి విజయ్, సభ్యులు మునాఫ్, ప్రసాదరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి..! ఎమ్మెల్యే రాజు.

**మడకశిర టౌన్ మార్చి 10 ప్రభాతవార్త.**

మడకశిర మండల పరిధిలోని ఆమిదాల గొంది, చందకచర్ల పంచాయతీలలో తాగునీటి సమస్య పంచాయతీల్లో ఉందని నేరుగా ఎమ్మెల్యే రాజు ద్విచక్ర వాహనంలో శిరస్సుకు హెల్మెట్ ధరించి రెండు పంచాయితీలలో గల గ్రామాలలో సుడిగాలని పర్యటన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజు పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గ్రామాల్లో ఉన్నటువంటి తాగునీటి సమస్యను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకొని వెంటనే తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం ఆమిదాల గొంది పంచాయితీ టీడీపల్లి తండాలో తాగునీటి సమస్యను రోడ్లను పరిశీలించారు. అనంతరం చందకచర్ల పంచాయతీ డి,అచ్చంపల్లి,ఎగువ అచ్చంపల్లి మరువపల్లి తదితర గ్రామాలలో మహిళలు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే తాగునీటి సమస్య రోడ్ల సమస్య తదితర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో నైన గాని తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పి ఆర్,ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. పంచాయతీలలో తాగునీటి సమస్యలపై ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు నాకు సమాచారం తెలియజేయాలని వారికి సూచించారు. నియోజకవర్గంలో రైతులకు కావలసిన విద్యుత్తును సకాలంలో అందించి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీలలో విద్యుత్తు అధికారులు ప్రజలకు సహకరించి నీటి సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా చేయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు. ప్రజా ప్రతినిధులు.నాయకులు కార్యకర్తలు. మహిళలు. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానం..

**ఆరో తరగతి, ఇంటర్ ప్రవేశాల అవకాశం**

**ఈనెల 12 నుంచి ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానం.**

**సమగ్ర శిక్ష అసిస్టెంట్ జిసిడిఓ అనిత**

**కొత్తచెరువు మార్చ్ 10 ప్రభాతవార్త.**

గ్రామీణ ప్రాంత నిరుపేద బాలికలకు కస్తూరి బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) ఒక వరం గా మారాయి . అన్ని మౌలిక వసతులతో కూడిన ఉచిత విద్యను అందిస్తూ ఆదరి స్తున్నాయి అలాంటి కేజీబీవీ లో ఆరవ తరగతి, ఇంటర్ ఫస్టియర్, 7 ,8, 9 , 10 తరగతిలో మిగిలిన సీట్లు కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందనీ సమగ్ర శిక్ష అసిస్టెంట్ జి సి డి ఓ అనిత ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2026 2027 విద్యా సంవత్సరం సంబంధించి ప్రవేశాలు కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది అయితే ఈ నెల 12 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు ఈ నోటిఫికేషన్ లో ప్రతి కేజీబీవీ నందు ఆరవ తరగతి కి 40 సీట్లు మరియు ఇంటర్ ఫస్టియర్ కి 40 సీట్లు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అలాగే ఏడు ,ఎనిమిది, తొమ్మిది ,పది తరగతులకు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్లకు ఏప్రిల్ ఒకటో తేదీన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించ బడతాయని సూచించారు. ఆఫ్లైన్ ద్వారా అంద జే సే దరఖాస్తులు స్వీకరించబడవు https// apkgbv.apcfss.in వెబ్సైట్ ద్వారా అప్లికేషన్ ప్రక్రియలు పూర్తి చేయాలి ఆన్లైన్లో ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయి .ఎంపికైన విద్యార్థులు జాబితా ఏప్రిల్ 13వ తేదీ విడుదల చేయబడుతుంది ఏప్రిల్ 13 నుంచి 17 వరకు సంబంధిత కస్తూరి బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు ధ్రువ పత్రాలు పరిశీలించి తరగతుల వారిగా సీట్లు కేటాయించబడతాయని ఆమె తెలిపారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి - ప్రిన్సిపల్ వాణిశ్రీ

**తాడిమర్రి మార్చి 10 (ప్రభాతవార్త)**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వాణిశ్రీ

నిరుపేద విద్యార్థిని లకు మెరుగైన విద్య ను బోధించడం కోసం మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కస్తూరిబా గాంధీ(కేజీబీవీ) విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వాణిశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు అర్హులైన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. 6 వ తరగతికి సంబంధించి 40, సీట్లు, మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో 40, సీట్లు చొప్పున అడ్మిషన్లు కల్పించడం కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. అలాగే 7 వ తరగతిలో 1సీటు మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1 సీటు ఖాళీ ఉందని వాటికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్ లైన్ ద్వారా అందజేయు దరఖాస్తులు స్వీకరించబడవని https://apkgbv.apcfss.in వెబ్ సైట్ ద్వారా అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని అన్నారు. పాఠశాల ప్రవేశానికి ఎంపికైన విద్యార్థినిల జాబితా ఏప్రిల్ 13న విడుదల చేయబడుతుందని ఏప్రిల్ 13 నుండి 17 వరకు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ధ్రువపత్రాలను పరిశీలించి తరగతుల వారీగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.

## ఆర్ ఓబీ పనులను వేగవంతంచేయండి...!

**ప్రజలకు ఇబ్బందులు తొలగించండి.. కమిషనర్ వెంకటరమణ**

**ధర్మవరం, మార్చి10,ప్రభాతవార్త**



ఆర్అండ్, కాంట్రాక్టర్ తో మాట్లాడుతున్న కమిషనర్

పట్టణంలోని కదిరిగేటు వద్ద చేపడుతున్న ఆర్ ఓబీ పనులను వేగవంతంగా చేపట్టాలని ఆర్అండ్బి అధికారులకు, కాం ట్రాక్టరు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సూచించారు. మంగళవారం కమిషనర్ తన చాంబర్లో ఆర్అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్ తో సమావేశమయ్యారు. ప్రజలు ఎన్నో పనుల మీదు పట్టణంలోకి రాకపోకలు సాగిస్తుంటారని, అటువంటి సమయంలో ఆర్ ఓబీ పనులు జరగకపోవవడం వల్ల ఇబ్బందులుపడుతున్నారి కమిషనర్ అన్నారు. అంతేకాక ఎక్కడపడితే అక్కడ గుంతలు ఉం డటం వల్ల ప్రజలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అదే విధంగా ఎర్రగుంట సర్కిల్ లో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని కట్టడి చేసే బాధ్యత ఆర్అండ్ బీ అధికారులదే నన్నారు. ప్రజల నుండి పిర్యాదు అందకముందే పనులు పూర్తీ చేసేలా వెంటనే చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలు

**గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త**

గుత్తిపట్టణంలో మంగళవారం రాష్ట్రపెన్షనర్లకార్యాలయంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెచిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి ఆమె దేశతొలిఉపాధ్యాయురాలుగా కృషిచేశారని వక్తలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు అబూబకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి కుళ్లాయిబాబు, నాయకులు ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, షెక్షావలి, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

